

# జగనాసుర వధ

## ఎందుకు?

గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో అత్యధికంగా మోసపోయింది, నష్టపోయింది పేద, బడుగు, బలహీనవర్గాలవారే. బటన్ నొక్కుడుతో అన్ని వర్గాల వారిని ఉద్ధరించానని నిత్యాసత్యాలు పలికే జగన్‌రెడ్డి తనకు సహజమైన మోసపు గుణంతో ఈ వర్గాలవారిని వంచనకు గురిచేశారు. నవరత్నాలు నవ మోసాలుగా మిగిలిపోయాయి. వివిధ పథకాల లబ్ధిదారుల్లో భారీగా కోతలు విధించారు. వివిధ పథకాల కింద ఇవ్వాల్సిన పలు విడతలను ఎగ్గొట్టారు. తాజాగా.. జనవరి నుంచి మార్చి వరకు నాలుగు పథకాల కింద జగన్‌రెడ్డి బటన్ నొక్కినా డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో ఇంతవరకు జమ కాలేదు. ఆయా పథకాల కింద నిధుల విడుదలకు అనుమతి ఇవ్వాలని ఎన్నికలకు వారం రోజుల ముందు జగన్ ప్రభుత్వం అనుమతి కోరితే రాష్ట్ర ఎన్నికల సంఘం ఇందులోని దురుద్దేశాన్ని గమనించి ఎన్నికలయ్యేదాక ఆగమని ఆదేశాలిచ్చింది. ఇవన్నీ పాత పథకాలేనని చెప్పే ప్రభుత్వం వాటికింద లబ్ధిదారులు నగదు బదిలీ చేయటానికి అనుమతి కోరటంలో ఆంతర్యమేమిటి? ఎన్నికల ప్రకటన రావటానికి రెండు రోజుల ముందు తనవారైన కాంట్రాక్టర్లకు వేలాది కోట్ల రూపాయలు చెల్లింపులు చేసిన జగన్‌రెడ్డి, బటన్ నొక్కిన వారం రోజుల్లోనే లబ్ధిదారులకు నగదు ఎందుకు బదిలీ చేయలేదు? నాలుగు నెలలు ఆగి ఓటింగ్ సమీపించిన తరుణంలో నగదు బదిలీ చేసి ఓటర్లను ప్రలోభపెట్టటానికే కదా?

పేదల సంక్షేమంలోనూ మోసాలు, రాజకీయాలే. సంక్షోభంలో పడిన సంక్షేమాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే జగనాసుర వధ అనివార్యం. దీనికి ముహూర్తం మే 13.

**ఇక మిగిలింది 5 రోజులే!**







# నాయకుడు ప్రతినాయకుడు

మహాకాయుడికి అభిముఖంగా ఓ మరగుజ్జు.
ఈ నాయకుడిది దార్శనికత. ఆ పాలకుడిది దమననీతి.
ఆధునికత ఈయన లక్షణం. ఫ్యూడల్ హింస అతగాడి జన్మ గుణం.
నిర్మాణం ఈయన పథం. నిర్మూలన అతని వ్యసనం.
భవిష్యత్తుకు బాటలు వేసింది ఒకరు. ఆ బాటలను తవ్వేసి రాక్షసానందం పొందుతున్నది మరొకరు.

---

చరిత్ర ఎందరో పాలకులను చూసింది. పాలకులైన ప్రతివారూ తెలుగు జాతికి నాయకులు కాలేకపోయారు. నాయకుడు, పాలకుడు పర్యాయపదాలు కావు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకునే ఎవరైనా పాలకుడు కావచ్చు, అయ్యారు. కానీ, నాయకుడంటే దార్శనికుడు కావాలి. వర్తమానాన్ని పాలిస్తూ భవిష్యత్ తరాలకు బాటలు వేసే దీర్ఘదర్శి కావాలి. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అలాంటి నాయకుడు ఎవరంటే ఠక్కున గుర్తుకొచ్చే పేరు నారా చంద్రబాబునాయుడు. వంశం పేరిట విత్తనం నాటి, కులం కప్పు కింద, మతం మకరందాన్ని గ్రోలిన నాయకుడు కాదాయన. భవిష్యత్ తరాల కోసం వర్తమానంలో విమర్శల గరళాన్ని మింగినవాడు. రాష్ట్రం అనే చెరకు తోటలో రసాన్ని తాను పీల్చి పిప్పిని మాత్రం ప్రజల ముఖాన కొట్టినవాడు కాదాయన. అందమైన ఆంధ్ర వనాన్ని మిడతల దండు నుంచి కాపాడి, అధునాతన పద్ధతుల్లో మరింత సస్యశ్యామలం చేయడానికి ప్రయత్నించినవాడు. తాత్కాలిక మెరమెచ్చులతో ప్రజలను మభ్యపెట్టలేదీ పెద్దాయన. ఉన్నదున్నట్టు చెప్పి ప్రగతికి మార్గదర్శనం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు అనుభవిస్తున్న ప్రగతిని పాతికేళ్ల క్రితమే దర్శించారు, నిర్దేశించారు. 46 ఏళ్ల రాజకీయ జీవితంలో రెండు తరాలను ప్రభావితం చేసినవారు, ఒక తరానికి కళ్ల ముందే ఫలాలను అందించినవారు. అనేక సానుకూల మార్పులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారకుడు. అన్నిటికీ మించి ప్రజాస్వామ్యవాది, నిరాడంబరుడు. అలాంటి శిఖర సమానుడు ఇప్పుడు మరో తరాన్ని తీర్చిదిద్దడానికి సన్నద్ధమయ్యారు.

ఈ చారిత్రక సందర్భంలో ఆయనకు అభిముఖంగా ఓ మరుగుజ్జు కుప్పిగంతులేస్తోంది. మరుగున పడిందనుకున్న ఫ్యూడల్ వ్యవస్థ అవశేషమొకటి ఈ మరగుజ్జు రూపందాల్చి తానే మహాకాయుడినంటోంది. అల్లరి మూకకు అండగా ఉండటమే నాయకత్వ లక్షణమని కీర్తించమంటోంది. మరణశయ్యపై రాజకీయ సౌధాన్ని నిర్మించుకున్న ఆ మరగుజ్జు ఎవరో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఆంధ్రుల చారిత్రక వారసత్వ సంపదగా పునరుద్ధరించ తలపెట్టిన 'అమరావతి'ని అంపశయ్యపైకి ఎక్కించానని, పోలవరాన్ని పాడుపెట్టానని ఆ మరగుజ్జు సంబరపడుతోంది. దార్శనికుడు వేసిన రహదారులను తవ్వించి రాక్షసానందం పొందుతోంది. పరిశ్రమలను పారదోలింది. రాష్ట్రాన్ని పెట్టుబడులకు మరుభూమిగా మార్చింది. వేరొకరు నిర్మించినవాటిని నిర్మూలించి, 'సువ్వేం చేశావ్.. నీ పేరు చెబితే ఏం గుర్తొస్తాయి' అని వెకిలిగా అడుగుతోంది. ఆ మరగుజ్జు మరచిపోతున్న విషయం ఏమంటే... చరిత్ర నిర్మాతలు చెక్కిన చిహ్నాలు చెరిపేస్తే చెరిగిపోవు. వాటి పునాదులపైన సరికొత్త సౌధాలు రూపుదిద్దుకుంటాయి. ఎవరు నిర్మాతలో, ఎవరు విధ్వంసకారులో చరిత్ర గుర్తుపెట్టుకుంటుంది. అలా గుర్తు చేసుకున్న కొన్ని అంశాలు....

రేపటినుంచి ప్రత్యేక పేజీలలో ధారావాహికంగా అందిస్తోంది చైతన్య రథం.



# చైతన్యరథం

సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు



నేడు కురుపాం, చీపురుపల్లి, విశాఖలో

## చంద్రబాబు ప్రజాగళం సభలు

అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు గురువారం పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం, విజయనగరం జిల్లా చీపురుపల్లిలో జరిగే ప్రజాగళం సభల్లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం విశాఖపట్నంలో జరిగే ప్రజాగళం సభలో పాల్గొంటారు. చంద్రబాబు ఉదయం 9.20కి హైదరాబాద్‌నుంచి విమానంలో బయలుదేరి విశాఖపట్నం చేరుతారు. హెలికాప్టర్‌లో కురుపాం వెళతారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు కురుపాంలోని రావాడ జంక్షన్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొని హెలికాప్టర్‌లో చీపురుపల్లి చేరుకుంటారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు చీపురుపల్లి మెయిన్‌రోడ్‌లోని ఎస్‌బీఐ ఎదురు సెంటర్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొని హెలికాప్టర్‌లో విశాఖపట్నం చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 7.30 వరకు విశాఖ సీతమ్మధార జంక్షన్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొని రాత్రికి విశాఖపట్నంలో బసచేస్తారు.

# చారిత్రక ఘట్టం!

## అగ్రనేతల రోడ్ షో సూపర్ హిట్



ఎన్డీయే అగ్రనేతల రోడ్ షో నభూతో నభవిష్యతి. విజయవాడ వీధుల్లో అపూర్వమైన వాతావరణంలో సుమారు గంటపాటు సాగిన రోడ్ షో -వర్తమాన ఎన్నికల ప్రచారంలో కూటమి సృష్టించిన చారిత్రక ఘట్టమే. పోటెత్తిన మహాజన ప్రవాహానికి ముందుభాగాన నిలబడిన అగ్రనేతలు నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్.. కేరింతలు కొడుతున్న ప్రజలను పలకరిస్తూ ముందుకు సాగారు. ఎన్టీఆర్ జిల్లా కేంద్రమైన విజయవాడలో బుధవారం రాత్రి నిర్వహించిన ఎన్డీయే కూటమి అగ్రనేతల రోడ్‌షో జనప్రభంజనమే. ➋

కౌంట్‌డౌన్ కామెంట్రీ



## వైసీపీని పునాదులతో సహా పెకిలించాలి

### కుప్పం ప్రచారంలో భువనేశ్వరి పిలుపు

- భూములను దోచుకునేందుకే ల్యాండ్ టైటిలింగ్ చట్టం
- జగన్ పాలనలో మహిళలకు భద్రత కరువు
- ఉపాధిలేక యువత ఆత్మహత్యలు
- వైసీపీ నేతల దోపిడీకి రాష్ట్ర ప్రజలు బలి
- కుప్పం ప్రజలకు చంద్రబాబు ప్రత్యేక మేనిఫెస్టో
- ఓటుతో ఫ్యాను రెక్కలు ఊడి కిందపడాలి



➐

### సెక్యులరిజానికి నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు

- మద్దతు ప్రకటించిన దక్షిణ భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు

5

### ప్రజారాజధాని అమరావతితోనే ముస్లింల సంక్షేమం సాధ్యం

- చంద్రబాబు సమక్షంలో కరపత్రం విడుదల చేసిన ముస్లిం మతపెద్దలు

5

### నా సోదరి భువనేశ్వరిని అవమానించారు

- వ్యక్తిగతం వంటివి పొరపాటున కూడా ఓటేయొద్దు: పవన్

3

ఆంధ్ర రాష్ట్ర వినాశమే
విశ్వసనీయ లక్ష్యమనేమో
ముక్కలుగా ప్యానులకు
మొదలెట్టావు కొంటుపోవా..!!

కిందపడిన మీసపోల
మాసలేదు మన జగన్
శృతిమించిన ప్రసంగాల
గొలువుపాటే పాడుతుండు..!!

సదా సమీ చెప్పినుగా
పదవులకే నీ ఓటమి
కూటమికే ఎదురులేదు
లేదు నదా జనబలమే!!

విశ్వతమా.. విశ్వసనీయ
జమిలి నేత జగను నదా..!?
ఏ.పా చంద్ర వసంత-గాలి
సుడిగుండం తైతో తక?

-కుమారీశ

దుష్ట పాలనకు చరమగీతం పాడి,

## అభివృద్ధికి పట్టం కట్టండి

- మంగళగిరిలో చేనేతల కుల బాంధవుల ఆత్మీయ సమావేశంలో నారా బ్రాహ్మణి
- బ్రాహ్మణికి బ్రహ్మరథం పట్టిన మంగళగిరి వాసులు
- దారిపొడవునా పూలు చల్లుతూ, హారతులు పడుతూ ఘన స్వాగతం



➑

### నరేంద్ర మోదీ అంటే దమ్ము, ధైర్యం, భరోసా!

కనిగిరి సభలో టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి లోకేష్

➍

చంద్రబాబు చేసేదే చెప్తారు..

### చెప్పింది చేస్తారు

ఎస్సీ మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

➏

### పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై ఇంత గందరగోళమా: వర్ల

⓫

# కింకర్తవ్యం!?

ప్రచారం రద్దు చేసుకుని జగన్ మల్లగుల్లాలు

- కీలకదశలో కాడిపారేసిన వైనం
- కమ్ముకున్న ఓటమి భయం
- సుదీర్ఘ సమీక్షలు దేనికోసం
- కొత్త హామీపైనా.. కుట్రకు రూపకల్పనా?
- తేలిపోయిన వైసీపీ మేనిఫెస్టో
- కూటమి హామీలు బుల్లెట్‌లా జనంలోకి
- అధినేత బేలమాటలతో అభ్యర్థులు కుదేలు
- ఆఖరి రాగం పాడేసినట్టేనా..

➓





వెల్లువెత్తిన జనాభిమానం



వికసితాంధ్రకు మోదీ పూజ



జయహో.. కూటమి



మీ గెలుపునకు మాది హామీ

# కృష్ణాతీరం.. వికసితాంధ్రం!

## చరిత్రసృష్టించిన రోడ్ షో ఘట్టం

- ఉర్రూతలూగించిన ఎన్డీయే అగ్రనేతలు
- విజయ-వాడవాడలా ప్రభం'జనం'
- ఊహించిన సీట్ల కన్నా ఎక్కువే: మోదీ
- అనిర్వచనీయ ఆనందం: చంద్రబాబు
- జ్ఞాపకాలు గుండెల్లో పదిలం: పవన్





విజయవాడ (చైతన్యరథం): ఎన్డీయే అగ్రనేతల రోడ్ షో సరికొత్త సంచలనానికి నాంది పలికింది. విజయవాడ వీధుల్లో ఉద్విగ్నభరితమైన వాతావరణంలో సుమారు గంటపాటు సాగిన రోడ్ షో -ప్రస్తుత ఎన్నికల ప్రచారంలో కూటమి సృష్టించిన చారిత్రక ఘట్టం అనిపించింది. భవిష్యత్తులో ఆవిష్కృతంకానున్న వికసితాంధ్ర రూపానికి అద్దం పట్టినట్టుగా గోచరించింది. సింపుల్‌గా చెప్పాలంటే -కూటమి సెంట్రిక్ చేసిన ఎన్నికల సందడిన్ని భావన కలిగింది. పోటెత్తిన మహాజన ప్రవాహానికి ముందుభాగాన నిలబడిన అగ్రనేతలు నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్.. కేరింతలు కొడుతున్న ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఎన్టీఆర్ జిల్లా కేంద్రమైన విజయవాడలో ఎన్డీయే కూటమి అగ్రనేతల రోడ్‌షో అట్టహాసంగా సాగింది. అశేష జనవాహినిమధ్య బుధవారం రాత్రి మున్సిపల్ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకూ సాగిన రోడ్ షో -కూటమి విజయానికి ముందస్తు వేడుకలా సాగడం విశేషం. ఓ చారిత్రక ఘట్టంలా సాగిన రోడ్ షో వైభవం వైసీపీ గుండెల్లో గుబులు పుట్టించిందని చెప్పొచ్చు. రోడ్ షోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్‌లు ఆద్యంతంగా చూస్తున్న ప్రజలకు అభివాదం చేస్తూ.. అభివాదం చేస్తూ.. ఉత్సాహపరుస్తూ ముందుకు సాగారు. భారీగా తరలివచ్చిన మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులతో విజయవాడ జనసంద్రమైంది. ఎన్డీయే కూటమికి మద్దతుగా రాజధాని రైతులు, మహిళలు బెంజిసర్కిల్ వద్దకు భారీగా తరలిరావడంతో రోడ్ షో ముగింపు ప్రదేశం -ఎన్నికల సభను తలపించేలా మారిపోయింది. కృష్ణాతీరంలోని వారియర్స్ విజయవాడ రోడ్ షో వైపే చూశారు. ప్రధాని మోదీ రోడ్ షో.. ఎన్డీయే కూటమిలో కొత్త జోష్ నింపింది. బందరు రోడ్డు జనసంద్రంతో కిక్కిరిసింది. ఏపీలో ప్రధాని మోదీ చేపట్టిన పలు ఎన్నికల ప్రచార యాత్ర గ్రాండ్ సక్సెస్. విజయవాడ రోడ్డుపై కూటమికి మద్దతుగా అడుగడుగునా అభిమానులు ఉప్పెన కొట్టి ఉత్సాహపరిచారు. రోడ్ షో గ్రాండ్ సక్సెస్ కావడంతో కూటమి నేతల్లో జోష్ పెరిగింది. కూటమి విజయం తథ్యమంటూ రోడ్ షోకు వచ్చిన కార్యకర్తలు నినదించి చేశారు. ఆద్యంతమూ వాతావరణం కూడా చల్లబడి ఆహ్లాదకరంగా మారడంతో.. అగ్రనేతలు నిర్వహించిన రోడ్ షో అపూర్వం.. అద్భుతం.. అనూహ్యం అనిపించింది.

**ఏపీలో ఊహించిన సీట్ల కన్నా ఎక్కువే: ప్రధాని మోదీ**

ఏపీలో కూటమి జోరుపట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతృప్తి వ్యక్తం చేస్తూ.. రోడ్ షో సక్సెస్ అని ప్రకటించారు. రోడ్ షో ముగిసిన తర్వాత మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎన్నికల ప్రచారం, తాజా పరిస్థితులపై చర్చించారు. తనకు అందిన నివేదికల మేరకు కూటమిదే అధికారమని మోదీ వారితో చెప్పినట్టు సమాచారం. ఊహించిన దానికంటే ఎక్కువ సీట్లే వస్తాయని, జగన్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన చెప్పినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. భేటీ అనంతరం గన్నవరం విమానాశ్రయం నుంచి మోదీ ఢిల్లీ బయల్దేరి వెళ్లారు.

**సరికొత్త చరిత్ర: చంద్రబాబు**

విజయవాడలో ప్రధాని మోదీ, జనసేనాని పవన్ కల్యాణ్‌తో కలిసి నిర్వహించిన రోడ్ షో సరికొత్త చరిత్ర సృష్టించిందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రకటించారు. రోడ్ షోలో పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. భారీ ప్రజాస్పందన అనిర్వచనీయ ఆనందం కలిగించిందన్నారు. మూడు పార్టీల అధినేతలకు లభించిన ప్రజాభిమానం ఎన్నికల ఫలితాలు ఎలాంటి వాతావరణానికి నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 4న కొత్త ప్రభుత్వం నెలకొల్పుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

**ఈ జ్ఞాపకాలు గుండెల్లో పదిలం: పవన్**

విజయవాడలో ప్రధాని రోడ్ షో విజయవంతం కావడంపట్ల జనసేన అధినేత పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. మోదీ తలపెట్టిన వికసిత్ భారత్ కోసం తాము నిర్విరామంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రధానితో కలిసి ఏపీలో పాల్గొన్న ఎన్నికల ప్రచారం ఎంతో విలువైనదన్నారు. ఈ జ్ఞాపకాలు ఎప్పటికీ గుండెల్లో పదిలంగా ఉండిపోతాయని

# వైసీపీని పునాదులతో సహా పెకిలించాలి

## కుప్పం ప్రచారంలో భువనేశ్వరి పిలుపు

- భూములను దోచుకునేందుకే ల్యాండ్ టైటిలింగ్ చట్టం
- జగన్ పాలనలో మహిళలకు భద్రత కరువు
- ఉపాధిలేక యువత ఆత్మహత్యలు
- వైసీపీ నేతల దోపిడీకి రాష్ట్ర ప్రజలు బలి
- కుప్పం ప్రజలకు చంద్రబాబు ప్రత్యేక మేనిఫెస్టో
- ఓటుతో ఫ్యాను రెక్కలు ఊడి కిందపడాలి



కుప్పం(రామకుప్పం)(చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో రాష్ట్రమంతా ఎక్కడ వైసీపీ ప్రభుత్వాన్ని పునాదులతో సహా పెకిలించాలని కుప్పం ప్రజలకు టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో రెండోరోజు బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా రామకుప్పం మండలంలో భువనేశ్వరి పర్యటించారు. రామకుప్పం సెంటర్లో ప్రజలను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ... వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతిపాలయిందన్నారు.

రాష్ట్రంలోని అన్ని వర్గాలు బాధితులుగా మారారు. దుర్మార్గాలను ప్రశ్నించే వారిపై వైసీపీ నేతలు దాడులు, హత్యలతో బెదిరింపులకు పాల్పడ్డారు. గత ఐదేళ్లుగా రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా టీడీపీ కార్యకర్తలపై వైసీపీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. అనేక కష్టాలు ఎదుర్కొన్న రాష్ట్ర ప్రజలకు దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఎన్నికల రూపంలో అవకాశం వచ్చింది. ప్రతి ఒక్కరు ఓటును ఆయుధంగా మలుచుకుని రాక్షస ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడించాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

### అభివృద్ధికి అర్థం తెలియదు

జగన్ పాలనలో మహిళలకు భద్రత లేదు. గంజాయి మత్తులో మహిళలపై వైసీపీ నేతలే అత్యాచారాలు, హత్యలకు పాల్పడ్డారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో 30వేల మంది మహిళలు అదృశ్యమైతే కనీసం ప్రభుత్వానికి పట్టించుకున్నట్లు కూడా లేదు. బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి కనీసం పరామర్శించిన దాఖలాలు లేవు. వైసీపీ పాలనలో గత ఐదేళ్లుగా రాష్ట్రం దారుణంగా దోపిడీకి గురైంది. ఇసుక, మద్యం, మైనింగ్, భూకబ్జాలతో వైసీపీ నేతలు రాష్ట్రాన్ని దోచుకున్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేశారు. వైసీపీ పాలనలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అయినా ఈ ప్రభుత్వం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రం నుండి కంపెనీలు పక్కనున్న రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఏపీకి కొత్తగా పెట్టుబడులు ఏమీ రాలేదు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏపీకి పెట్టుబడులు వెల్లువెత్తుతూ వచ్చే. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అవన్నీ పారిపోయాయి. వైసీపీ నేతలకు దోచుకోవడం తప్ప, అభివృద్ధి అంటే అర్థం తెలియదు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు చేసేలా, సంక్షేమాన్ని అందించేలా సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించారు. వాలంటీర్లకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక తప్పకుండా న్యాయం చేస్తారు. వైసీపీ ఇచ్చిన పథకాలకంటే మెరుగైన పథకాలను చంద్రబాబు ప్రకటించారు. కూటమి మ్యానిఫెస్టో ముందు వైసీపీ మేనిఫెస్టో తల దించక తప్పలేదని భువనేశ్వరి అన్నారు.

### భూములు దోచుకునేందుకే..

జగన్మోహన్‌రెడ్డికి భూదాహం పెరిగింది. అందుకే వైసీపీ నేతలందరికీ రాష్ట్ర ప్రజల భూములను దోచి పెట్టేందుకు ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తీసుకువచ్చారు. జగన్ ధూర్త మనసుతో జగనన్న భూరక్ష పథకాన్ని జోరుగా సాగించేందుకు కుట్ర పన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలంతా గ్రహించాలి. తాత ముత్తాతల నుండి వంశపారంపర్యంగా మనకు సంక్రమించిన ఆస్తులను లాక్కునేందుకు వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపు చట్టాలను మనపై రుద్దుతోంది.

ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రజ లంతా వ్యతిరేకించాలి. మీ భూములు మీకు ఉండాలి అంటే వైసీపీ ప్రభుత్వాన్ని చిత్తు చిత్తుగా ఓడించాలి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుపై రెండో సంతకం పెడతారని భువనేశ్వరి స్పష్టం చేశారు.

### కుప్పం ప్రత్యేకం

తనను ముఖ్యమంత్రిని చేసిన కుప్పం ప్రజలకు ఏదోఒకటి చేయాలని చంద్రబాబు నిత్యం పరితపిస్తూ ఉంటారు. కుప్పం నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు రానున్న ఎన్నికల సందర్భంగా కుప్పం ప్రజలకు ప్రత్యేక మేనిఫెస్టోను 20 పాయింట్లతో ప్రకటించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే కుప్పం ప్రజలకు ఇచ్చిన ప్రత్యేక మేనిఫెస్టోలోని ప్రతి అంశాన్ని నెరవేరుస్తారు. కుప్పంలో అత్యధిక మెజార్టీ తీసుకొచ్చే పోలింగ్ బూత్ ప్రాంతాన్ని నేను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాను. కుప్పం అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తాను. రాక్షస పాలనను గద్దె దించి ప్రజాప్రభుత్వ స్థాపనే లక్ష్యంగా రాష్ట్ర ప్రజలు రానున్న ఎన్నికల్లో మద్దతు పలకాలి. టీడీపీ కార్యకర్తలు మే 13వరకు సైకిల్ స్పీడు పెంచాలి. అధైర్యపడి వారిని బెదిరించినా అయినా సరే మనం ముందు వెళ్లాలి తప్ప... ఎక్కడా వెనక్కి తిరిగి చూడ కూడదు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కూటమి అభ్య ర్థులకు రాష్ట్ర ప్రజలు పట్టం కట్టి, ప్రజా ప్రభుత్వానికి స్వాగతం పలకాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

### ప్రజలతో మమేకమవుతూ..

కుప్పం నియోజకవర్గంలో నారా భువనేశ్వరి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.ప్రజా ప్రభుత్వ ఆవశ్యకతను వివరిస్తూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కుప్పం ప్రజలను చైతన్యపరుస్తున్నారు. గ్రామ గ్రామాన భువనేశ్వరికి మహిళలు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారు.పార్టీ కార్యకర్తలు పూల మాలలు, పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతున్నారు. రామకుప్పం మండలంలోని రామకుప్పం, బందార్ల పల్లి, నెర్నిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని భువనేశ్వరి పూర్తి చేశారు. గ్రామస్థులను ఉద్దేశించి భువనేశ్వరి ప్రసంగించి, వారిలో చైతన్యాన్ని నింపారు. ఓటు విలువ మన ప్రజలకు అర్థమయ్యేలా భువనేశ్వరి వివరించారు. వైసీపీ ఐదేళ్ల వైఫల్యాలు, దుర్మార్గాలను ప్రజలకు కళ్లకు కట్టినట్లుగా తెలియజేశారు.



### యువగళంపై పుస్తకం ఆవిష్కరణ


రాష్ట్రంలో టీడీపీ యువనేత నారా లోకేష్ సాగించిన యువగళం పాదయాత్ర విజయవంతంపై పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపిన విషయం తెలిసిందే. యువగళం కార్యక్రమంపై అంధ్రజ్యోతి పత్రిక ఒక పుస్తకం రూపొందించింది. ఈ పుస్తకాన్ని జన కేంద్రం వద్ద జాతీయం ఉదయం భువనేశ్వరి ఆవిష్కరించారు.





# దుష్ట పాలనకు చరమగీతం పాడి, అభివృద్ధికి పట్టం కట్టండి



- మంగళగిరిలో చేనేతల కుల బాంధవుల ఆత్మీయ సమావేశంలో నారా బ్రాహ్మణి
- బ్రాహ్మణికి బ్రహ్మరథం పట్టిన మంగళగిరి వాసులు
- దారిపొడవునా పూలు చల్లుతూ, హారతులు పడుతూ ఘన స్వాగతం

మంగళగిరి(చైతన్యరథం): వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడాలని ఆంధ్రరాష్ట్ర ప్రజలకు నారా బ్రాహ్మణి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆమె మంగళగిరి నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్, గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌కు సంఘీభావంగా చేనేత కుల బాంధవుల ఆత్మీయ సమావేశం జరిగింది. గంజి నాగరాజు, అనుమాల నాగేశ్వరం, మునగాల శ్రీనివాసరావు, బొల్లాదుల బాలకృష్ణ, గాజుల శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి నారా బ్రాహ్మణి, పెమ్మసాని చంద్రశేఖర్ సతీమణి శ్రీ రత్న, టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ...మంగళగిరి ప్రజలు తమ కుటుంబసభ్యులని, లోకేష్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి రాగానే మంగళగిరిని అభివృద్ధి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం. పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## చేనేత హబ్‌గా మంగళగిరి

మంగళగిరి చేనేతకు అంతర్జాతీయ గుర్తింపు కోసం నారా లోకేష్ ఎంతో తపిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోదీకి మంగళగిరి చేనేత శాలువాతో లోకేష్ సత్కరించారు. అధికారంలోకి రాగానే చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తాం. పవర్ లూమ్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్ కు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అమలు చేస్తాం. నేతన్నలకు ఇన్సూరెన్స్ కల్పిస్తాం. ముడి సరుకులు, నూలు, రంగులపై సబ్సిడీ పునరుద్దరిస్తాం. పండుగ కానుకల్లో చేనేత వస్త్రాలను కూడా చేర్చి అందిస్తాం. ప్రతి నియోజకవర్గంలో చేనేత బజార్లు ఏర్పాటు చేస్తామని బ్రాహ్మణి హామీ ఇచ్చారు.

## అంతర్జాతీయ ఖ్యాతి ఖాయం: శ్రీరత్న

పెమ్మసాని శ్రీరత్న మాట్లాడుతూ..ఇంతటి అరాచకపు ప్రభుత్వం జీవితంలో మరోసారి











చూడబోమన్నారు. మీరు వేసే ఓటు మీ భవిష్యత్ ను నిర్ణయిస్తుందని గుర్తుంచుకోండి. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు సేవచేసే వారే నిజమైన నాయకుడు. ఆ లక్షణాలు ఉన్న వ్యక్తి నారా లోకేష్. లోకేష్ ఆధ్వర్యంలో మంగళగిరి చేనేతకు అంతర్జాతీయ ఖ్యాతి రావడం ఖాయమన్నారు.

## జగన్‌ను చిత్తుగా ఓడించాలి: పంచుమర్తి

ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్‌రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపు ఇచ్చారు. మంగళగిరి వాసులంతా నారా లోకేష్‌ను గెలిపించుకోవాలి...80 వేలకు పైగా మెజారిటీ ఇవ్వాలి. ధరలు బాదుడు, పన్నులు, బాదుళ్ల పేరుతో మధ్య తరగతిని, పేదలను రోడ్డున పడేసిన జగన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలి. అన్ని వర్గాలను ఆదుకునేలా మేనిఫెస్టో రూపొందించిన చంద్రబాబు అధికారంలోకి వస్తేనే సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో అందిస్తారన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో నందం అబద్దయ్య, రిట్లపల్లి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి జానకీదేవి, దామర్ల రాజు, మునగపాటి మారుతిరావు, జొన్నాదుల రాజా, గుత్తికొండ ధనుంజయరావు, కాండ్రు శ్రీనివాసరావు, పెండెం శివరామకృష్ణ, తిమ్మ శ్రీమన్నారాయణ, జాలంపూడి అంజమ్మరావు, మంచు రాము, జగ్గారపు రాము, పెంజమూరు అపారావు, మన్నంగి శివ శేషయ్య, బత్తుల చిదానంద శాస్త్రి పాల్గొన్నారు.

## ఆలయాల్లో పూజలు, చర్చిలో, దర్గాలో ప్రార్థనలు

దుగ్గిరాల మండలం ఈమని పంచాయతీ పరిధిలోని చిలువూరు రామాలయం, శ్రీకృష్ణుడు, నాగేంద్ర స్వామి ఆలయాల్లో నారా బ్రాహ్మణి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు చేశారు. ఓల్డ్ మంగళగిరిలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. అనంతరం మంగళగిరి బాప్టిస్ట్ కాలనీలోని చర్చిలో ప్రార్థనలు చేశారు.



## పీఎంకె తండాలో వైసీపీ నుండి టీడీపీ లోకి చేరికలు..

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన భువనేశ్వరి**

రామకుప్పం(చైతన్యరథం): కుప్పం నియోజకవర్గం, రామకుప్పం మండలం, పీఎంకె తండాలో 10 కుటుంబాలు బుధవారం వైసీపీ నుండి టీడీపీ లో చేరాయి. వీరికి నారా భువనేశ్వరి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పీఎంకె తండా ప్రజలు కోరిక మేరకు చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఓం శక్తి దేవాలయాన్ని నిర్మిస్తారని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వ స్థాపనకు కూటమి అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలు శ్రమించాలని భువనేశ్వరి పిలుపునిచ్చారు.

## మాచర్ల, కారంపూడి సీఐలు, వెల్దుర్తి ఎస్ఐ బదిలీ

అమరావతి: పల్నాడు జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పట్టించుకోకుండా వైసీపీ నేతలతో కలిసి, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ముగ్గురు పోలీసు అధికారులపై ఈసీ వేటు వేసింది. మాచర్ల సీఐ పి.శేషగిరిరావు, కారంపూడి సీఐ చిన్నమల్లయ్య, వెల్దుర్తి ఎస్ఐ పంగా శ్రీహరిని బదిలీ చేస్తూ బుధవారం రాత్రి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తక్షణం విధుల నుంచి తప్పుకోవాలని ఆదేశించింది. బదిలీ చేసిన వారికి ఎన్నికల విధులు అప్పగించవద్దని పేర్కొంది. మాచర్ల నియోజకవర్గంలో వరుసగా హింసాత్మక ఘటనలు, ప్రతిపక్ష నేతలపై వరుస దాడులు, వాహనాల ధ్వంసం, తదితర సంఘటనలపై మాచర్ల, కారంపూడి, వెల్దుర్తి పోలీసులపై టీడీపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. టీడీపీ నేతల ఫిర్యాదు మేరకు ఈసీ చర్యలు తీసుకుంది.

# మీ బిడ్డలా ఆదరించండి..
# అభివృద్ధి చేసి చూపిస్తాడు



- మంగళగిరిని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే నారా లోకేష్ సంకల్పం
- జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యం
- గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు మాత్రమే అభివృద్ధి చెందాయి
- అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే లోకేష్ ప్రధాన లక్ష్యం
- ప్రచారంలో ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్

తాడేపల్లి టౌన్(చైతన్యరథం): మీ బిడ్డలా ఆదరించి నారా లోకేష్‌ను ఆశీర్వదిస్తే, మంగళగిరి నియోజకవర్గాన్ని, రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాడని ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణం పోలకంపాడులో నారా లోకేష్ కుటుంబ సభ్యులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్ సిక్స్ గురించి వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. వీరికి ఎక్కడికక్కడ స్థానికులు, మహిళలు ఘన స్వాగతం పలికి హారతులు పట్టారు. ఈ సందర్భంగా గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో లోకేష్‌కు ప్రజా స్పందన బాగుందని పేర్కొన్నారు. ఎవరిని మాట్లాడించినా లోకేష్‌కే తమ ఓటు వేస్తామని చెబుతున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ అరాచకపాలనను రాష్ట్ర ప్రజలందరూ చూశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే లోకేష్ ప్రధాన లక్ష్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధి రావాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. వైసీపీ పాలనలో యువత భవిష్యత్తు, మహిళా సాధికారత అంధకారమయ్యాయని విమర్శించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, చంద్రబాబు హయాంలో 73శాతం పనులు పూర్తి చేసిన పోలవరం పనులను నిలిపేశారని మండిపడ్డారు. విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు పెంచేసి, పన్నులతో సామాన్యుల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసరాల ధరలు సామాన్యులకు దుర్లభంగా మారుతున్నాయన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రోడ్లు, పరిశ్రమలు, సాగు, తాగునీటి ప్రాజెక్టులపై కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ఇలా అనేక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేసిన వైసీపీ సర్కారుపై అన్ని వర్గాల వారు మండిపడుతున్నారన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్‌ను, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసం

జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసం, అరాచకం,అప్పులు తప్ప అభివృద్ధి శూన్యం అని ఆరోపించారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లు ఇవి రెండు మాత్రం అభివృద్ధి చెందాయని ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడా లేనన్ని పిచ్చి మద్యం బ్రాండ్లు ఏపీలోనే దొరుకుతున్నాయని విమర్శించారు. కల్తీ మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించే వారిపై దాడులు, అక్రమ కేసులు, గృహ నిర్బంధాలకు తెగబడ్డారని, రాష్ట్రం అప్పుల పాలైందని విమర్శించారు.

### ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే లోకేష్ సంకల్పం

మంగళగిరిని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే నారా లోకేష్ సంకల్పం అని గారపాటి శ్రీనివాస్ అన్నారు. నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందారని, అలాంటి లోకేష్ గెలిస్తే మంగళగిరితో పాటు రాజధాని ప్రాంతం మొత్తం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

నియోజకవర్గంలో లోకేష్ అందించిన తోపుడు బండ్లు, టిఫిన్‌బండ్లు, ఇస్త్రీబండ్లు, కూరగాయలబండ్లు ఆయా కుటుంబాల జీవనోపాధికి ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు అందించిన వాటర్ ట్యాంకర్లు, వైద్యసేవలకు ఆరోగ్యరథాలు, ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు కుట్టుమిషన్లు, దివ్యాంగులకు తోపుడుబళ్లు, [illegible], వృద్ధ కళాకారులకు పెన్షన్లు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, పాదచారులు సేదతీరేందుకు సిమెంటు బల్లలు ఇలాంటి 29 సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ పేదలను ఆదుకుంటున్న లోకేష్ గెలిస్తే నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధి చేస్తారో ప్రజలు ఆలోచించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో గారపాటి [illegible], [illegible], టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# కింకర్తవ్యం!?

## ప్రచారం రద్దు చేసుకుని జగన్ మల్లగుల్లాలు

- కీలకదశలో కాడిపారేసిన వైనం
- కమ్ముకున్న ఓటమి భయం
- సుదీర్ఘ సమీక్షలు దేనికోసం
- కొత్త హామీలైనా.. కుట్రలకు రూపకల్పనా?
- తేలిపోయిన వైసీపీ మేనిఫెస్టో
- కూటమి హామీలు బుల్లెట్‌లా జనంలోకి
- అధినేత బేలమాటలతో అభ్యర్థులు కుదేలు
- ఆఖరి రాగం పాడేసినట్లేనా..

[illegible]

### మేనిఫెస్టోల్లో తేడా..

[illegible]

### డీబీటీ బదిలీతో డీలా

[illegible]

### బేల మాటలు ఓటమి సంకేతమే

[illegible]

### జగన్‌పై అభ్యర్థుల ఒత్తిడి

[illegible]

# ఎన్నికల వేళ అధికారుల అత్యుత్సాహం

- టీడీపీ నేతలపై భౌతిక దాడులకు తెగబడుతున్న అధికార పార్టీ నేతలు
- ప్రేక్షకపాత్ర పోషిస్తున్న పోలీసులు... బాధితులపైనే రివర్స్‌లో కేసుల నమోదు
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి టీడీపీ నేత బుచ్చిరాం ప్రసాద్ ఫిర్యాదు



[illegible]

### ఏపీకి తరలి వచ్చే ఓటర్లకు సౌకర్యాలు కల్పించాలి

[illegible]

### ఏపీ ఫైబర్ నెట్‌లో వైసీపీ నేతల ముఖచిత్రాలు

[illegible]

## విదేశాలకు వెళతా..?

# అనుమతివ్వండి

- సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్
- 17 నుంచి జూన్ 1 వరకు లండన్,స్విట్జర్లాండ్,ఫ్రాన్స్ వెళ్లాల్సి ఉందని అభ్యర్థన
- కౌంటర్ దాఖలుకు సీబీఐకి కోర్టు ఆదేశం
- విచారణ నేటికి వాయిదా

[illegible]

## వ్యతిరేకులను గొడ్డలితో నరికేయండి!

### అప్పుడు మీరే సింగిల్ ప్లేయర్: భారతికి షర్మిల కౌంటర్

- ఎన్నికలయ్యాక పరారయ్యేందుకు అవినాష్ ఏర్పాట్లు చేసుకున్నారని ఎద్దేవా

కడప: ఎన్నికల తరువాత దేశం దాటి వెళ్లేందుకు కడప ఎంపీ అవినాష్ రెడ్డి పాస్ పోర్టును రెడీ చేసుకుని సిద్ధంగా పెట్టుకున్నారని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అవినాష్‌రెడ్డికి, ఆయన వెనకున్న వారికి ఓటమి భయం పట్టుకుందన్నారు. అందుకే.. ఎన్నికల ఫలితాల తర్వాత.. ఏ క్షణమైనా ఊరు దాటి.. దేశం దాటి పోయేందుకు పాస్ పోర్టు రెడీ చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కడపలో బుధవారం షర్మిల మీడియాతో మాట్లాడుతూ ... [illegible]

### జోగి తాయిలాల డంప్ స్వాధీనం

పెనమలూరు: కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గంలో ఓటర్ల ప్రలోభాల కోసం ఉంచిన వివిధ రకాల వస్తువులను పోలీసులు పట్టుకున్నారు. ... [illegible]

### వైసీపీ మూకల రాళ్లదాడి

#### ఇద్దరు టీడీపీ కార్యకర్తలకు గాయాలు

... [illegible]

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై ఇంత గందరగోళమా?

- బయటి రాష్ట్రాల్లో ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసుల ఓటు మాటేమిటి?
- వాళ్లకు ఓటేసే అవకాశంపై ఈసీ స్పష్టత ఇవ్వాలి
- పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్న అధికారులు
- ఇప్పటికీ జిల్లా కలెక్టర్లకు, ఆర్వోలకు క్లారిటీ లేదు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శలు



అమరావతి(చైతన్యరథం): పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై ఇంత గందరగోళం ఎందుకని ఎన్నికల అధికారులను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ప్రశ్నించారు. ... [illegible]

#### పోలీసు నోడల్ అధికారి ఎవరు?

... [illegible]

#### హిందూపురం సమస్యలు పరిష్కరిస్తాం

... [illegible]

#### జగన్ మాటల్లో ఓటమి భయం

... [illegible]

# నిధుల్లేకుండా ఉత్తుత్తి బటన్‌లు..

# టీడీపీ అడ్డుకుందంటూ విష ప్రచారం

### - జగన్‌రెడ్డిపై మండిపడ్డ ఎమ్మెల్సీ అశోక్‌బాబు

- తప్పుడు రాతలతో సాక్షి పత్రిక అసత్య ప్రచారం
- మార్చిలో నొక్కిన బటన్లకు పోలింగ్ ముందు డబ్బులిస్తారట
- ఎన్నికల తరువాత ఇవ్వాలన్న ఈసీ
- టీడీపీ ఆపిందంటూ ప్రజలను మోసం చేస్తున్న జగన్ రెడ్డి



అమరావతి(చైతన్యరథం): ఖజానాలో నిధులు లేకుండా ఉత్తుత్తి బటన్‌లు నొక్కిన జగన్‌రెడ్డి ఇప్పుడు తప్పుడు ప్రచారాలకు తెరలేపి చంద్రబాబు, టీడీపీపై విష ప్రచారం చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు మండిపడ్డారు. ... [illegible]

#### నిధుల్లేకుండా ఉత్తుత్తి బటన్‌లు

... [illegible]

#### ఆరోగ్యశ్రీ నిర్వీర్యం

... [illegible]

#### ప్రజలకోసమే బాబు ఆలోచనలు

... [illegible]

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# పల్లె మీద కుట్ర!

[illegible]

## మాటకు మాట



**జగనన్న పాలనకు ముగ్గులై ప్రజలంతా వైసీపీకే ఓటేయాలని చూస్తున్నారు: తానేటి వనిత**



[illegible]

## జగన్ ఫాసిస్ట్ పాలనను

# పాతాళంలో పాతరేద్దాం!

[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

# వై.కా.పా వారు దాడులు ఆపకపోతే ప్రతిదాడులు తప్పవు

**- టీడీపీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి హెచ్చరిక**



**కర్నూలు (చైతన్యరథం):** జిల్లాలో వై.యస్.ఆర్.సి.పి.నాయకులు తెలుగుదేశంపార్టీ నాయకులపైనా, కార్యకర్తలపైనా భౌతిక దాడులకు పాల్పడుతున్నారనీ ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదనీ, తెలుగుదేశం పార్టీ చూస్తూ ఊరుకోదనీ, ప్రజాస్వామ్యంపై గౌరవముంది కనుక ఉపేక్షిస్తున్నామనీ, వై.కా.పా. వారి దాడులు పునరావృతమైతే తెలుగుదేశంపార్టీ ప్రతిదాడులకు వెనుకాడబోదని కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి హెచ్చరించారు. ఎంపీ. డా.సంజీవకుమార్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్లమెంట్ ప్రధానకార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్‌తో కలిసి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు.

నిన్నటి రోజు ఆలూరు నియోజకవర్గం, ఆలూరు మండలం, మణెకుర్తి పంచాయితీ పరిధిలోని అంగసగల్లు గ్రామంలో వై.కా.పా.కు చెందిన రౌడీషీటర్లు, కొంతమంది ముద్దాయిలు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై గొడ్డళ్లతో దాడులకు పాల్పడ్డారనీ, ఇందులో గాయాలపైన వ్యక్తులకు సుమారు 30 నుండి 35 వరకు కుట్లు పడ్డాయనీ, అయితే స్థానికంగా ఉన్నటువంటి పోలీస్ అధికారులు సంగటనను నివారించకుండా వై.కా.పా. వారికి అండగా నిలిచారనీ ఇది అత్యంత హేయమైన నచర్య అని దీన్ని పూర్తిగా ఖండిస్తున్నామనీ అన్నారు. చట్టప్రకారం గొడవలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన కొంతమంది పోలీస్ వారు అధికార పార్టీకి తొత్తులుగా మారారనీ ఇలాగే వ్యవహరిస్తే రానున్న రోజులలో తీవ్రపరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందనీ, దాడులు చేయడం వై.కా.పా వారికే కాదు తమ పార్టీ వారికి కూడా తెలుసననీ అవసరమైతే ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కర్రలు చేతబూనడానికి కూడా మా కార్యకర్తలు వెనుకాడబోరనీ హెచ్చరించారు. వై.యస్. జగన్మోహన్రెడ్డి కర్నూలు జిల్లాకు ఏమి చేయకపోయినా సిగ్గులేకుండా జిల్లాకు ఓట్లడగటానికి వస్తున్నారనీ, జిల్లాలోని యువత ఎలాంటి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వలసకూలీలనుగా మార్చినందుకు, రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడిన, మహిళల పై హత్యాచారాలు ఎలా కొనసాగాయో చివరిసారి చూసుకోవడానికి వస్తున్నారా అని ప్రశ్నించారు. ఇక జగన్ సాగించే చివరి పర్యటన ఇదేననీ అన్నారు.

జిల్లాలోని ఆలూరు, కోడుమూరు, కర్నూలు నియోజకవర్గములలో కొంత మంది పోలీస్ అధికారులు అధికార పార్టీకి వత్తాసుపలుకుతున్నారనీ, అలాంటి వారిపై చర్యలు తీసుకోవలసినదిగా కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు ఉమేకుమార్‌కి ఫిర్యాదు చేయడం జరిగిందనీ, ఓటమి భయం పట్టుకున్న జగన్, వై.కా.పా. వారు పెత్తందారులు కేవలం బడుగు, బలహీనవర్గాల వారిని దాడులకు ఉసిగొలిపి వారి చుట్టూ తిప్పుకుంటూ కేసులలో ఇరికించేందుకు బడుగులను పావులుగా వాడుకుంటున్నారనీ, దాడులకు పాల్పడిన వారు, దాడికి గురైన వారు కూడా బడుగులే కనుక బడుగులను బలహీన పర్చేందుకు వై.కా.పా. నాయకులు కుట్రలు చేస్తున్నారనీ, ఇది గమనించాలనీ వారికి పావులుగా మారవద్దనీ పిలుపునిచ్చారు. ఇప్పటికే ఓటమి బయం పట్టుకున్న జగన్ ఇలా దాడులకు ఉసిగొలుపుతున్నారనీ అలాగే 13వ తేదీన అక్రమాలకు పాల్పడేందుకు, డబ్బు, మద్యం, రౌడీలను సిద్ధం చేసుకుంటున్నారనీ, ప్రజలు దీన్ని గమనించాలనీ ప్రతి ఒక్కరు మీ అమూల్యమైన ఓట్లను పార్లమెంటు, అసెంబ్లీకి రెండు కూడా తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకే వేసి జిల్లాలోని 14 యం.యల్.ఎ.లను 2 యం.పి.లను గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారిని చేసుకుంటేనే జిల్లాలోని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్న విషయాన్ని విస్మరించవద్దనీ ప్రతి ఒక్కరికి విజ్ఞప్తిచేశారు. ఇప్పటికే ప్రజలు జగన్ ఓడించేందుకు సిద్ధమైన ందున దానిని గ్రహించి అక్రమ మార్గాలను జగన్ ఎంచుకున్నారనీ, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవ్వరు కూడా వై.కా.పా. వారికి భయపడాల్సిన అవసరం లేదనీ, ధైర్యంగా ఎదుర్కోవాలనీ, మీకు జిల్లా తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నంద్యాల నాగేంద్ర, కె. ఇ. జగదీష్, బి. సంజీవలక్ష్మీ, పి.హనుమంతరావు చౌదరి మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకెళ్తున్న పరిటాల కోడళ్లు



**- అత్తమ్మ గెలుపే లక్ష్యంగా ప్రచారం**

**- నియోజకవర్గంలో ఈసారి టీడీపీ జెండా ఎగురుతుందని ధీమా**

**రాప్తాడు (చైతన్యరథం):** ఎన్నికల ప్రచారం తుది అంకానికి చేరుకున్న నేపథ్యంలో పరిటాల రవి కోడళ్లు ప్రచారంలో జోరు పెంచారు. ఓ వైపు పెద్ద కోడలు పరిటాల జ్ఞాన.. మరోవైపు చిన్న కోడలు పరిటాల తేజశ్వి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధ వారం మధ్యాహ్నం నుంచి పరిటాల జ్ఞాన ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రచారం చేపట్టా రు. అలాగే పరిటాల తేజశ్వి అనంతపురం రూరల్ మండలం నరసనాయునికుంట గ్రామం లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలసి వారు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ కూటమి మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లారు. స్థానికులు వారికి ఘన స్వాగతం పలికారు. కొన్ని చోట్ల మహిళలు వారికి హారతులు పడు తూ స్వాగతం పలికారు. మా ఓటు టీడీపీకే అంటూ స్పష్టంగా చెప్పారు. గ్రామాల్లో తమకు వస్తున్న స్పందన చూస్తుంటే కచ్చితంగా ఈసారి టీడీపీకి భారీ విజయం ఖాయమని పిస్తోందన్నారు. పరిటాల సునీతమ్మను గెలిపించుకోవాలనే పట్టుదల ప్రతి ఒక్కరిలో కనిపి స్తోందన్నారు. గతంలో జరిగిన తప్పు మరోసారి జరగనివ్వమని ప్రజలు చెబుతున్నారన్నా రు. ఈసారి రాప్తాడులో కచ్చితంగా టీడీపీ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## తస్మాత్ జాగ్రత్త.. ఈ సారి జగన్‌కు అవకాశమిచ్చారో మీ భూములు హాంఫట్ : కాల్వ

**రాయదుర్గం (చైతన్యరథం):** రైతు భూములు దోచేసే కుట్ర జగన్ చేస్తున్నాడు.. తస్మాత్ జాగ్రత్త... నమ్మి ఈ సారి అవకాశం ఇచ్చారో.. అంతే మీ భూములు హాంఫట్. అంటూ గోనెహాల్, బెనకల్ ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థి కాలవన్న హెచ్చరిక చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ప్లీస్... అంటూ అందరి కాళ్ళు పట్టుకొని రాష్ట్రంలో అందలం ఎక్కిన జగన్ 5 ఏళ్లుగా ప్రజలను జలగలా పీల్చి పిప్పిచేశాడన్నారు. సహజ వనరుల దోపిడితో ఆరంభించి.. మాఫియా అవతారమెత్తి... ప్రభుత్వ, ప్రైవేటు భూ కబ్జాలు, దందాలు, అక్రమార్జనలతో చెలరేగిపోయాడు. డీజిల్, వంటగ్యాస్, విద్యుత్తు, బస్సు ఛార్జీల ధరలతో పాటు నిత్యావసర ఆరుకుల ధరలు విపరీతంగా పెంచేసి సామాన్యులకు నరకం చూపించాడన్నారు. రాష్ట్ర ఖజానా దోపిడీ చేసి సొంత ఆస్తులు పెంచుకొన్నారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తి మోసపురిత హామీలతో మరోసారి సీఎం గద్దె నెక్కడానికి చేస్తున్న ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు. మరోసారి అవకాశం ఇస్తే మాత్రం... పథకం ప్రకారం రైతుల భూములు స్వాధీనం చేసుకొంటారని హెచ్చరించారు.



ఇప్పటికే అందుకు అనుగుణంగా భూ చట్టంలోని లొసుగులతో నల్లచట్టం తీసుకొచ్చారని వివరించారు. జగన్ ఆగడాలకు కళ్ళెం వేయాల్సి ఉందని సూచించారు. సైకిల్ గుర్తుపై ఓటువేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలపై ఉందని విన్నవించారు.

## ఏపీలో వైకాపా గుండాయిజం రాజ్యమేలుతుంది..త్వరలోనే స్వస్తి పలకనున్న ప్రజలు

**- పూసపాటి అశోక్ గజపతి రాజు , అతిథి విజయలక్ష్మి గజపతిరాజు**



**విజయనగరం (చైతన్యరథం):** ఏపీలో వైకాపా గుండాయిజం రాజ్యమేలు తుందని.. త్వరలోనే స్వస్తి పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు , తెలుగుదేశం- జనసేన - బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అన్నారు. పట్టణం బొడ్డువారి జంక్షన్ లోనిర్వహించిన ఎన్నికల ప్రచార బహిరంగ సభల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదితి గజపతి రాజు మాట్లాడుతూ..ఈ వైకాపా పాలనలో అరాచకాలు, అక్రమ కేసులు, రౌడీయిజం, దౌర్జన్యాలు, విధ్వంసాలు చేస్తూ ప్రజలను హింసించారని, ప్రశ్నించే వారిపై కక్ష సాధింపు రాజకీయాలు చేసారని విమర్శించారు. ఇటువంటి రాక్షస పాలనను అంతమొందించడానికి తెదేపా జనసేన బీజేపీ పార్టీలు కలిశాయని, మాకు మీ మద్దతు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడాలని అన్నారు. ఈ ఎన్నికలలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని, పిల్లలకు మంచి ఉద్యోగాలు వస్తాయని, మహిళలకు రక్షణ ఉంటుందని, పోలవరం, రాజధాని పూర్తి అవుతాయని అన్నారు.

## వైసీపీ పాలనలో ఉత్సవ విగ్రహాలుగా స్థానిక ప్రజాప్రతినిధులు

**- ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వై.వి.బి రాజేంద్రప్రసాద్**

**శ్రీకాకుళం(చైతన్యరథం):** భవిష్యత్తులో పంచాయతీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మనుగడ సాగించాలంటే వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని గెలిపించాలని ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వై.వి.బి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం శ్రీకాకుళంలో పర్యటించిన ఆయన ఎన్డీయే కూటమి అభ్యర్థి గుండు శంకర్‌కు మద్దతుగా ఎన్నిల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కూటమి మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం వై.వి.బి మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థలకు నిధులు, విధులు, అధికారాలు పునరుద్ధరిస్తామని... అలాగే సర్పంచులకు, ఎంపీటీసీలకు, జడ్పీటీసీలకు, కౌన్సిలర్లకు, కార్పొరేటర్లకు గౌరవ వేతనం పెంచుతామని కూటమి మేనిఫెస్టోలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రాజకీయాలకతీతంగా రాష్ట్రంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఎన్డీయే కూటమి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ హయాంలో పంచాయతీలకు కేటాయించిన నిధులను పక్కదారి పట్టించి దోచుకున్నారని, దీంతో సర్పంచులు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థలను, పంచాయతీలను నిర్వీర్యం చేసిందని, సుమార్ రూ.36 వేల కోట్ల నిధులను ఇతర పథకాలకు మళ్లించిదని ఆరోపించారు. ఉపాధిహామీ పథకం 14,15 ఆర్థిక సంఘం, జలజీవన్ మిషన్ నిధులను దారి మళ్లించడం వల్ల గ్రామాల్లో మౌలిక సదుపాయాలు సమకూరక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గుండాల్లా ప్రవర్తిస్తున్న వైసీపీ నేతలు

## - మండిపడ్డ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు (చైతన్యరథం): వైసీపీ నేతలు, కార్యకర్తలు గుండాల్లా ప్రవర్తిస్తూ రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ మండిపడ్డారు. నరసరావుపేట టౌన్‌లోని 6వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్త అయిన మానెడి మోహన్ కుటుంబ సభ్యులపై వైసీపీ రౌడీలు దాడి చేయడం దారుణమన్నారు. దాడిలో గాయపడిన మోహన్ కుటుంబ సభ్యులను బుధవారం కొమ్మాలపాటి శ్రీధర్ పరామర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ముందు ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అన్నివిధాల అడ్డదారులు తొక్కుతున్నారని అన్నారు. మా కార్యకర్తల ఇళ్లపై దాడులు చేయడం నీచమైన చర్య అని, ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కొమ్మాలపాటి శ్రీధర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ



సమావేశంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రాము, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు చంద్రా అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం!

## - ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

జగ్గయ్యపేట (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టీడీపీ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ పేర్కొన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలో జగ్గయ్యపేట పట్టణంలో 8వ వార్డు 70వ బూత్ తొర్రగుంటపాలెంలో అదేవిధంగా జగ్గయ్యపేట మండలం షేర్ మొహమ్మద్ పేట క్రాస్ రోడ్డులో కూటమి పార్టీల నాయకులతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతయ్య ఇంటింటికి వెళ్లి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే టీడీపీ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 నిరుద్యోగ భృతి, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు, ప్రతి రైతుకు యేట 20,000 ఆర్థిక సాయం, ప్రతినెల అవ్వతాతలకు 4000 రూపాయలు పెన్షన్ పథకాలు, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను, 18



సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 1500 రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఈ సూపర్ సిక్స్ పథకాల వివరాలను తెలియజేస్తూ మే 13వ తేదీ జరగబోవు ఎన్నికలలో మీ పవిత్రమైన,అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు ముద్రించి అత్యధిక మెజార్టీతో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా, కేశినేని శివనాథ్ (చిన్ని)ని ఎంపీగా,శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అను నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని అభ్యర్థిస్తున్నానన్నారు. అందుకు ప్రజలు పూర్తి మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ రద్దు చేసిన చేనేత పథకాలన్నీ పునరుద్ధరిస్తాం

- చేనేత కార్మికులకు ఉపాధి కల్పించలేని దుస్థితి
- వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన సహకార సంఘాలు



మైలవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిన చేనేత కార్మికుల సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం టీడీపీ-జనసేన-బీజేపీ పెడన నియోజకవర్గ అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్‌తో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ఆయన వివరించారు. వైసీపీ ప్రభుత్వ తీరుతో చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో వారి సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేశామని ఆయన గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిన సహకార సంఘాలు చేనేత కార్మికులకు ఉపాధి కల్పించలేని దుస్థితి నెలకొందన్నారు. కలంకారీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొన్న ఆయన కూటమి అధికారంలోకి రాగానే చేనేత, కలంకారీ పరిశ్రమల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను టీడీపీ అధినేత చంద్రబాబు తీసుకుంటారని భరోసా ఇచ్చారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీ గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

# చంద్రబాబుతోనే పారిశ్రామికాభివృద్ధి సాధ్యం

## - గుంటూరులో పర్యటించిన ఎన్ఆర్ఐ టీడీపీ బృందం

గుంటూరు (చైతన్యరథం): చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని జయరాం కోమటి అన్నారు. గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ జయరాం కోమటి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ ప్రతినిధి బృందం కలిశారు. ఈ సందర్భంగా జయరాం కోమటి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు ద్వారానే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని, వైసీపీ పాలనలో పరిశ్రమలు రాకపోగా.. ఉన్న పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రవాసాంధ్రులను బెదిరించడంతో పాటు తప్పుడు కేసులు నమోదుచేస్తున్నారని, జగన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితే ప్రవాసాంధ్రులు రాష్ట్రానికి రావాలంటే ప్రత్యేక వీసా కావాలన్నారు. విధ్వంసం పాలనకు ప్రజలు ముగింపు పలకాలని కోరారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ విజయం కోసం పలువురు ప్రవాసాంధ్రులు రాష్ట్రానికి తరలివచ్చి ప్రచారం నిర్వహిస్తున్నారని, ప్రవాసాంధ్రులు రాష్ట్ర ప్రజలు గర్వించేలా పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. తెలుగువాడి వాణిని పార్లమెంట్‌లో సమర్థంగా నిర్వహిస్తానని, పరిశ్రమలు, పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తానా పూర్వాధ్యక్షులు సతీష్ వేమన, గుంటూరు మిర్చియార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, వెంకట్ కోగంటి, నాగ పంచుమర్తి, రాము జక్కంపూడి, చందు గొర్రెపాటి, రామకృష్ణ అనుమోలు, శ్రీకాంత్ ఉన్నం, అశోక్ సుంకపల్లి, అనిల్ దొండపనేని, శ్రీహరి మందాడి, నాని వడ్లమూడి, గౌతమ్, సుమన్ లావు, వెంకట చైతన్య మాదల, ఫణి గారపాటి, సాయి బొల్లినేని, భాను మంగులూరి, శివ మొక్కపాటి, చందు అమ్మినేని తదితరులు పాల్గొన్నారు.



# ఆకస్మిక వర్షంతో రైతులకు భారీ పంటనష్టం

- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలుచెయ్యాలి
- ఎమ్మెల్యే వేగుళ్ల డిమాండ్



మండపేట (చైతన్యరథం): మంగళవారం కురిసిన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా తడిసిన ధాన్యం ను రైతుల నుంచి తక్షణమే ప్రభుత్వం ఆంక్షలు సడలించి కొనుగోలు చేయాలని కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భారీ వర్షాలు కారణంగా తడిసి ముద్దయిన ధాన్యం ను వేగుళ్ళ కూటమి నేతలతో కలిసి మండపేట కపిలేశ్వరపురం రోడ్డు నేలటూరులో రైతులు కళ్ళాల్లో ఆరపెట్టుకుని విక్రయానికి సిద్ధం చేసుకుంటూండగా మంగళవారం ఒక్క సారిగా వాతవరణంలో మార్పుతో భారీ ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షం వల్ల నియోజకర్గం లో రైతులు దాన్యం కళ్లాల్లో తడిసి ముద్దయిందన్నారు. రైతులు కష్టించి పండించిన ధాన్యం చేతికందిన వేళ ఆకస్మిక వర్షం కారణంగా రైతులు తీవ్రంగా పంట నష్టపోయారన్నారు. ధాన్యం తడిసిన రైతుల సమస్యలు గురించి వేగుళ్ళ అడిగితెలుసుకున్నారు. తక్షణమే రైతుల వద్ద తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని వేగుళ్ళ ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. రైతుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. ఆయన వెంట బిజేపి నాయకుడు కోనసత్యన్నారాయణ, హరిబాబు, పాలచర్ల శిరీష్, తదితరులు ఉన్నారు.

# కొండపల్లిలో పోటెత్తిన ప్రజలు !

## - విజయోత్సవ ర్యాలీని తలపిస్తూ కేపీ ఎన్నికల ప్రచార యాత్ర



మైలవరం (చైతన్యరథం): కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.సి.ఎం కాలనీ నుంచి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహాకూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ కి, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) కి స్థానికులు ఘనస్వాగతం పలికారు. కొండపల్లి పసుపుమయంగా మారింది. తెదేపా అభ్యర్థి కేపికి మహిళలు హారతులు ఇచ్చి, వీరతిలకం దిద్దారు. కొండపల్లిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది. మహిళలు, యువత స్వచ్ఛందంగా తరలివచ్చారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపి ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి మహాకూటమికి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# పి.గన్నవరంలో కూటమి అభ్యర్థులను గెలిపించండి



పి.గన్నవరం (చైతన్యరథం): అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం అయినవిల్లి లంకలో బుధవారం సాయంత్రం పి.గన్నవరం నియోజకవర్గ జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణతో కలిసి టీడీపీ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గంటి హరీష్ బాలయోగికి సైకిల్ గుర్తుపైన, పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ జనసేన అభ్యర్థి గిడ్డి సత్యనారాయణకి గాజుగ్లాసు గుర్తుపై ఓటేసి అఖండ విజయం చేకూర్చాలని సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో అయినవిల్లి మండల టీడీపీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసి గంగుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మూలపాలెం సర్పంచ్ బొబ్బా ప్రభాత్, టీడీపీ మైనారిటీ నాయకులు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యం కూటమితోనే సాధ్యం !

- మైనారిటీల ప్రాణాలు తీసిన జగన్ రెడ్డిని గద్దె దించుదాం
- పామర్రు మైనారిటీ ఆత్మీయ సమావేశంలో జగన్‌రెడ్డిపై ఎం.ఎ షరీఫ్, వర్ల కుమార్ రాజా ధ్వజం



పామర్రు (చైతన్యరథం): కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టే జగన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమేందుకు సిద్ధం కావాలని ఎన్డీయే కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. ఈ మేరకు పామర్రు పట్టణం [illegible] కళ్యాణమండపంలో నిర్వహించిన మైనారిటీల ఆత్మీయ సమావేశంలో శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ షరీఫ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. సమావేశంలో వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ... అబ్దుల్ సలాం, మిస్బా లాంటి మైనారిటీల ప్రాణాలు బలిగొన్న జగన్‌రెడ్డికి మైనారిటీలు ఓటేస్తే మిగిలిన వారి ప్రాణాలకు గ్యారంటీ ఉంటుందా అని ప్రశ్నించారు. [illegible]

### చంద్రబాబు పాలనలోనే హైదరాబాద్‌లో మతసామరస్యం

[illegible]

## రానున్నది అభివృద్ధి ,సంక్షేమం అందించే చంద్రన్న పాలన

- కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు



ముమ్మిడివరం (చైతన్యరథం): [illegible]

## ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి


- అధికారులకు కొనకళ్ల నారాయణరావు ఫిర్యాదు



మచిలీపట్నం (చైతన్యరథం): [illegible]

## బటన్ నొక్కి నొక్కి జగన్మోహన్‌రెడ్డి అలసిపోయారు


- ఇక ఆయనకు సెలవు ఇద్దాం : వంగవీటి రాధా



గుంటూరు (చైతన్యరథం): [illegible]

## గన్నవరంలో ఐదోవ రోజు 227 పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల వినియోగం

- ఓటు హక్కు వినియోగించుకున్న వివిధ విభాగాల ప్రభుత్వ సిబ్బంది



గన్నవరం (చైతన్యరథం): [illegible] "మొత్తం 2,036 పోస్టల్ బ్యాలెట్లలో గత 5రోజుల్లో కలిపి 1,840 మంది వినియోగించుకున్నారు" [illegible]

# లాయర్ల కష్టానికి త్వరలోనే ఫలితం...

# అధికారంలోకి రాగానే ఆ నల్లచట్టం రద్దు

- టీడీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- విజయవాడ బార్ అసోసియేషన్ మెంబర్స్ తో ఆత్మీయ సమావేశం
- సమావేశంలో పాల్గొన్న కేశినేని చిన్ని, గద్దె, బొండా



విజయవాడ (చైతన్యరథం) : జగన్ తెచ్చిన నల్లచట్టం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కి వ్యతిరేకంగా లాయర్లు చేసిన న్యాయపోరాటం ప్రజల్లో అవగాహన పెంచింది. [illegible]

[illegible]

## కూటమి ప్రభంజనంలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయం

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహర ప్రసాద్



[illegible]

## తోపుడు బండ్ల వ్యాపారస్తులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే వేగుళ్ళ



మండపేట (చైతన్యరథం): తోపుడు బండ్ల వ్యాపారుల [illegible]

## ఎన్డీఏ కూటమికి పెరుగుతున్న మద్దతు

- టీడీపీలోకి ఊపందుకున్న వలసలు
- [illegible] సమక్షంలో పార్టీలోకి చేరికలు



[illegible]

## రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం!

- టీడీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ధారు నాయక్



[illegible]

## కోవిడ్ వ్యాక్సిన్‌ను వెనక్కి తీసుకున్న ఆస్ట్రాజెనెకా



[illegible]

## కెనడాలోని సిక్కు వేర్పాటువాదులకు భారత్ హెచ్చరిక



[illegible]

# ఇజ్రాయెల్‌కు అమెరికా షాక్

- కీలక ఆయుధాల సరఫరా నిలిపివేత



[illegible]

## బ్రిటన్ విమానాశ్రయాల్లో మొరాయించిన ఈ-గేట్లు

- ప్రయాణికుల అవస్థలు



[illegible]


## 'ట్రంప్‌తో ఏకాంతంగా గడిపా'

కోర్టులో శృంగార తార సాక్ష్యం




[illegible]

# జపాన్‌లో ఖాళీగా 90 లక్షల ఇళ్లు



[illegible]


మీ ఆడ బిడ్డ పెళ్లి చేసి,
కట్నం కింద భూమి జిరాక్స్
పేపర్ లు ఇస్తాం అంటే,
వాళ్ళు ఒప్పుకుంటారా ?
జగన్ తెచ్చిన చట్టంతో,
మీకు ఆస్తి ఉన్నా,
మీ కూతురు పెళ్లి కూడా
చేయలేరు